# పరిచయం:

# ఫిలేమోను

దాదాపు క్రొత్త నిబంధనలో అంతర్గతమైనది పౌలు రచనలలో చివరిది అపొస్తలుడైన పౌలు ఫిలేమోనుకు వ్రాసిన ఈ చిన్న పత్రిక. కేవలం 25 వచనాలను మాత్రమే కలిగియున్న ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక చాలా సులువుగా అలక్ష్యము చేయబడినది మరియు తరచుగా నిర్లక్ష్యం చేయబడింది. ఈ సంక్షిప్త పత్రిక అంత గొప్ప సిద్ధాంత సంబంధమైన చర్చలను మరియు కనీసం ఒక మహాకావ్యమువంటి వచనాన్నైనా కూడ కలిగియుండలేదు. తరుచూ ఫిలేమోను పత్రికను గూర్చి అడుగబడే ప్రశ్నలేమనగా, "ఎందుకు అసలు ఇది బైబల్‌లో ఉంచబడినది?" అయినప్పటికి, యిది నేటి లేఖనాలలో ఒక ముఖ్యమైన భాగముగా కొనసాగుచున్నది, ఎందుకనగా యిది చాలా తెలివిగా క్రైస్తవ ప్రోద్భలమును రూపుదిద్దును, మరియు యిది యేసు మార్గమును అనుసరించేవారు ఒకరియెడల ఒకరు వ్యవహరించే విధానముపై క్రైస్తవ విశ్వాసము కలిగియుండవలసిన నాటకీయ ప్రభావాన్ని ప్రదర్శించుచున్నది.

ఈ పత్రికలో అనేక ప్రశ్నలకు సమాధానము చెప్పకుండానే విడిచి పెట్టబడ్డాయి. ఫిలేమోను, అప్ఫియకును మరియు అర్ఖిప్పునకును మధ్యగల సంబంధమేమి? ఒనేసిము ఎలా దాసునిగా మారాడు? ఒనేసిము తిరిగి రాకూడదనే ఉద్దేశముతో పారిపోయెనా? లేదా ఆయన పౌలు యొక్క సహాయమును మాత్రమే కోరాడా? ఆయన పౌలునెలాగు కనుగొన్నాడు? ఫిలేమోను మరియు ఒనేసిముకు మధ్యగల వ్యక్తిగత సంబంధమేమి? క్లుప్తంగా చెప్పాలంటే, ఈ పత్రిక యొక్క పూర్వ చరిత్రను గూర్చి మనకు తెలియనివి యింకా ఎంతో ఉన్నాయి.

ఏది ఏమైనప్పటికిని, ఆసక్తికరమైన ఈ కథలోని విషయాలు మాత్రము చాలా స్పష్టముగా యున్నవి. ఫిలేమోను పౌలు యొక్క ప్రసంగముచేత మారుమనస్సు పొందిన దాసుల యజమాని. ఒనేసిము అనువాడు ఫిలేమోనుచే సొంతము చేసుకొనబడిన దాసుడు. ఆయన పౌలును కనుగొనుటకు వెళ్ళి, అలాగే మారుమనస్సు పొందాడు. పౌలు చెరసాలలోయున్నప్పుడు, ఒనేసిమును ఫిలేమోనుతో సమాధానపడుటకు తిరిగి ఫిలేమోను వద్దకు పంపాడు. ఆయన తిరిగి వెళ్ళుతూ పౌలు ఫిలేమోనును ప్రోత్సహించుటకును, ఒనేసిమును ప్రభువునందు తన సహోదరునిగా పరిగణించునట్లు ఒక లేఖను వ్రాసి ఫిలేమోనుకు పంపాడు.

అపొస్తలుడు, దాసుని-యజమాని, దాసుడు వీరు ముగ్గురు ఒక నూతన మరియు క్లిష్ట పరిస్థితులలో యున్నారు. వారు యేసుతో కలిగిన సంబంధము దానినిబట్టి ఒకరితో ఒకరు కలిగియున్న సంబంధము వారిని చాలా సున్నితమైన ఈ విషయాన్ని విధేయతతోకూడిన లోతైన ఆలోచనతో మరియు ఒకరినొకరు ఉన్నతమైన గౌరవముతో స్వీకరించాలని ఆ ముగ్గురిని కోరుకొంటుంది. అపొస్తలుడైన పౌలు ఫిలేమోనుకు వ్రాస్తున్నప్పటి సందర్భము అటువంటిది. నేడు బానిసయనే సమస్య దాదాపు ప్రపంచమంతటా కనుమరుగైనది, కానీ తోటి క్రైస్తవులను నిజమైన సహోదరుడుగా మరియు సహోదరిగా పరిగణించుటకైన పోరాటము యింకను క్రైస్తవ అనుచరులకు ఒక సవాలుగా మిగిలియుంది. యిది వాస్తవమైయున్నంతకాలము,

అపొస్తలుడైన పౌలు ఫిలేమోనుకు వ్రాసిన ఈ 25 వచనముల పత్రిక సంఘమునకు ఒక ముఖ్యమైన ఉద్దేశముకొరకు సహకరిస్తునేయుండును.

## గ్రంథకర్త

ఈ పత్రిక యొక్క మొదటి మాట గ్రంథకర్త తననుతాను "పౌలుగా" పరిచయం చేసుకున్నాడు. ఈ లేఖను వ్రాస్తున్నప్పుడు ఆయన "క్రీస్తుయేసు ఖైదీ" (1 వచనం) అదేవిధముగా "వృద్ధుడైన పౌలు" (9 వచనం). ఈ లేఖలోని ప్రతి సూచన పౌలు తన జీవితపు చివరి సంవత్సరాలలో, ఖైదీగా ఉన్నప్పుడు ఈ లేఖ వ్రాయబడినదనే ముగింపును ఎత్తి చూపుచున్నది. ఈ ఆలోచనను కొంతమంది (ఫెర్డినాండ్ బార్ మరియు 19వ శతాబ్దపు టుబిన్‌జన్ స్కూల్) సవాలు చేసినప్పటికి, "నేడు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక యొక్క ప్రామాణికత విశ్వవ్యాప్తముగా అంగీకరించబడింది, కాబట్టి దానిని ప్రశ్నించుటకు గల తీవ్రమైన కారణమేమియు లేదు."[1]

పౌలుతో కూడ ఈ లేఖను పంపినవాడు "సహోదరుడైన తిమోతి" అని చెప్పబడినది (1 వచనం). తిమోతియు పౌలు యొక్క యవ్వనుడైన సహాయకుడు, ఆయన అపొస్తులుడితో పాటు చాలా విస్తారముగ ప్రయాణము చేసినవాడు, తరచు ఆయన యొక్క దూతగా సేవ చేసేవాడు. పౌలు యొక్క 6 పత్రికలలో (2 కొరింథీయులకు వ్రాసిన ప్రతిక, ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక, కొలస్సీయులకు వ్రాసిన పత్రిక, 1 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక, 2 థెస్సలొనీకయులకు మరియు ఫిలేమోను) తిమోతి పౌలుతో కూడ పంపబడినవాడుగా పిలువబడుచున్నాడు. "సహ–రచయిత" కంటే "జతలో–పంపబడినవాడు" అనునది బహుశ తిమోతియును వర్ణించుటకైన ఖచ్చితమైన పదమైయుండవచ్చు, ఎందుకనగా పత్రిక వెనుకయున్న అధికారము పౌలునుండి వచ్చినది. 4వ వచనము ప్రారంభములో, పౌలు బహు వచనమును ("మనము" మరియు "మేము") ఉపయోగించుటకు బదులు ప్రథమ పురుషుడు ఏక వచనమును ("నేను" మరియు "నా") ఉపయోగించాడు. సంబోధనలో తిమోతియు కూడ చేర్చబడినప్పటికి, ఈ పత్రిక చదువుచున్నప్పుడు ఫిలేమోను విన్నది పౌలు యొక్క "స్వరమును" మాత్రమే.

## పొందినవారు

ఈ లేఖ జతపనివాడునైన ఫిలేమోనుకును, "మన సహోదరియైన అప్ఫియకును, తోడి యోధుడైన అర్ఖిప్పునకును, నీ యింట ఉన్న సంఘమునకును" వ్రాయబడినది (1, 2 వచనాలు). ఈ చిరునామాలోని ప్రతి విషయాలు ఒక ప్రత్యేక ఆసక్తి కలిగియున్నవి.

*ఫిలేమోను.* ఈ పేరు క్రొత్త నిబంధనలో ఆయన పేరుతోగల ఈ పత్రిక ద్వారానే మనకు తెలియజేయబడింది, ఫిలేమోను ఒక బానిస–యజమాని, పౌలు యొక్క పరిచర్య ద్వారా క్రైస్తవుడయ్యాడు. ఈయన తప్పక కొలస్సీ సంఘములోని సభ్యుడైయుండవచ్చు. మరియు ఈయన ధనికుడు (యింటిలో సంఘము కూడుకొనుటకు అవకాశమిచ్చిన బానిస–యజమాని). పౌలు ఈయనను "ప్రియుడు" (1 వచనం), "సహోదరుడా" (7, 20 వచనాలు), మరియు "పాలివాడు" (17 వచనం) అను మృదువైన మాటలతో వర్ణించాడు. పౌలు ఈయనకు నేరుగా బోధించాడో లేదా పరోక్షంగా, బహుశా ఎపఫ్రాదితు యొక్క పని ద్వారా

(కొలొస్సయులకు 1:7) బోధించాడాయనేది ఖచ్చితముగా తెలియదు. విషయమేదైనప్పటికి పౌలు ఎంతో ధైర్యముతో ఫిలేమోనుకు "... నీ ఆత్మ విషయములో నీవే నాకు ఋణపడి యున్నావని నేను చెప్పనేల?" (19 వచనం) అని జ్ఞాపకం చేసాడు. ఎక్కువసార్లు, ఫిలేమోను పౌలుతో కూడ దేవుని యొక్క రాజ్యములో జత పనివాడుగా పరిచితుడై ఉన్నాడు (1 వచనం) ఈ వ్యక్తీకరణ మరల 24 వచనములో; ఎపఫ్రా, మార్కు, అరిస్తార్కు, దేమా, లూకా అని వర్ణిస్తు కనబడుతుంది. ఈ మాటను ఉపయోగించుట ద్వారా దేవుని యొక్క పనిలో ఫిలేమోనును కూడ జతపనివాడుగా పౌలు పరిగణించినట్లు సూచించుచున్నది. అనగా వారు ఎక్కడో ఒక చోట ప్రక్క ప్రక్కన పనిచేసారో లేదా ఒక ఉద్దేశముకొరకు వేరువేరు చోట్ల పనిచేసారో అనేది మనము నిర్ణయించలేము.

*అప్ఫియ.* పౌలు ఈ క్రైస్తవ స్త్రీని "మన సహోదరి" (2 వచనం) అని వర్ణించాడు. బహుశ ఈమె ఫిలేమోను భార్య కానీ లేదా సహోదరికానీ అయియుండవచ్చు. అలా కాకపోతే ఫిలేమోను ఇంటివారిలో ఈ ప్రభావముగల స్త్రీ సంఘసభ్యురాలై యుండవచ్చు.

*అర్ఖిప్పు.* ఈ మనుష్యుడు "మన [పౌలు మరియు తిమోతియు] తోటి యోధుడుగా" గుర్తించబడినాడు (2 వచనం). ఫిలిప్పీయులకు 2:25లో పౌలు ఎపఫ్రొదితుకు అన్వయించిన ఒక మాట. కొలొస్సయులకు 4:17లో పౌలు అర్ఖిప్పు కొరకు ఈ క్రింద క్లిష్టమైన ఆజ్ఞను వ్రాసియున్నాడు: "మరియు – ప్రభువునందు నీకు అప్పగింపబడిన పరిచర్యను నెరవేర్చుటకు దాని గూర్చి జాగ్రత్త పడుమని అర్ఖిప్పుతో చెప్పుడి." ఈయన బహుశ ఫిలేమోను మరియు అప్ఫియ యొక్క సహోదరుడు లేదా కుమారుడైయుండవచ్చు.

*నీ యింట ఉన్న సంఘము.* నేడు సంఘములు సాధారణంగా సంఘముగా కూడుకొనుటకు కట్టడములను లేక భవనాలను నిర్మించుకొంటారు. ఏది ఏమైనప్పటికిని, ప్రారంభ శతాబ్దములో సంఘములు సహజముగా ఇండ్లలోనే కూడుకొనేవి (అపొస్తలుల కార్యములు 2:46; 5:42). అటువంటి పరిస్థితులలో, సంఘము కూడుకొనుటకు సరిపడినంత చోటున్న ఇంటిని కలిగిన క్రైస్తవుడు సంఘ కూడికకు అవకాశము యిస్తాడు. అకుల మరియు ప్రిస్కిల్ల (రోమీయులకు 16:3–5; 1 కొరింథీయులకు 16:19) మరియు నుంఫా దీనికి ఉదాహరణ (కొలొస్సయులకు 4:15). పౌలు రచనలో యింట కూడిన సంఘమును పేర్కొంటూ వందన వచనములను వ్రాసిన పత్రిక ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక మాత్రమే.

## ఫిలేమోను మరియు కొలొస్సీ

పౌలు ఫిలేమోనుకు మరియు కొలొస్సయిలోయున్న సంఘానికి వ్రాసిన పత్రిక ఒకే సమయము, ఒకే పట్టణములోని ప్రజలకు వ్రాయబడినట్టుగా కనబడుతుంది మరియు ఒకరి ద్వారానే అందచేయబడినట్లు కనబడుచున్నది. అనేక పేర్లు ఈ రెండింటిలోను పేర్కొనబడ్డాయి:

| వ్యక్తి | కొలొస్సయులకు | ఫిలేమోను |
|---|---|---|
| ఎపఫ్రా | 1:7; 4:12 | 23 వచనం |
| ఒనేసిము | 4:9 | 10 వచనం |
| అరిస్తార్కు | 4:10 | 24 వచనం |
| మార్కు | 4:10 | 24 వచనం |
| లూకా | 4:14 | 24 వచనం |
| దేమా | 4:14 | 24 వచనం |

ఈ రెండు పత్రికల మధ్య ఒక బలమైన సంబంధం కొలొస్సయులకు 4:7–9లో కనిపిస్తుంది:

> ప్రియ సహోదరుడును, ప్రభువునందు నమ్మకమైన పరిచారకుడును, నా తోడి సేవకుడునైన తుకికు నన్ను గూర్చిన సంగతులన్నియు మీకు తెలియజేయును. మీరు మా స్థితి తెలిసికొనునట్లును మీ హృదయములను అతడు ఆదరించునట్లును, అతనిని అతనితోకూడ నమ్మకమైన ప్రియ సహోదరుడైన *ఒనేసిమును* మీయొద్దకు పంపుచున్నాను; *ఇతడు మీ యొద్దనుండి వచ్చినవాడే*; వీరిక్కడి సంగతులన్నియు మీకు తెలియజేతురు. (నొక్కి చేర్చబడింది.)

రెండింటిని కలిపి తీసుకొనినట్టైయతే, తుకికును మరియు ఒనేసిమును – కలిపి ఒకేసారి పౌలుచే రెండు పత్రికలను అనగా ఒకటి సంఘమంతటికీ, వేరొకటి కొలొస్సీ సంఘములో సభ్యుడైన ఫిలేమోనుకు ప్రత్యేకముగా వ్రాయబడిన పత్రికను యిచ్చి పంపబడినట్లుగా ఆధారాలు సూచిస్తున్నాయి.

### పత్రిక వ్రాయబడిన సమయం మరియు స్థలము

ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక మరియు ఎఫెసీయులకు, ఫిలిప్పీయులకు, మరియు కొలొస్సయులకు వ్రాసిన పత్రిక "చెర పత్రికలుగా" పిలువబడినాయి. పౌలు ఫిలేమోనుకు వ్రాసినప్పుడు చెరలో యున్నాడనేది ప్రశ్నించలేనిది. ఎందుకనగా విస్తారమైన అంతర్గత రుజువులను (1, 9, 10, 13, 23 వచనాలు) బట్టి దానిని గూర్చి ప్రశ్నించలేము. అపొస్తలుల కార్యములు 28:30, 31లో చెప్పిన ప్రకారం చెరలో వ్రాసిన పత్రికలు అనునవి, పౌలు రోమా చెరలోయున్నప్పుడు వ్రాయబడినవని సంప్రదాయకమైన ఆలోచన కలదు. ఒకవేళ ఇది నిజమైతే ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక సుమారు క్రీ.శ. 60–62 మధ్యకాలంలో అనగా పౌలు రోములో బందీయైయుండి కైసరు ముందు నిలుచుటకై సిద్ధపడుతున్న కాలంలో వ్రాయబడినది.

రోమానుండి కొలొస్సీ పట్టణమునకు మధ్యగల దూరం దాదాపు వెయ్యి మైళ్ళు. కాబట్టి ఫిలేమోను దూర ప్రాయాణాన్ని నిర్వహించియుండవచ్చునా అన్న సందేహం తర్జుమాదారులకు కలదు. వారు రోముకు బదులు కైసరయ లేదా ఎఫెసు అని సూచించిరి. పౌలు కైసరయలో ఖైదుచేయబడిన విషయమును గూర్చి అపొస్తలుల కార్యములు 23:31–27:1లో నమోదు చేయబడింది. క్రీ.శ. 58–60 మధ్య కాలంలో జరిగింది. ఎఫెసులో పౌలు ఖైదీయైయుండుట

ప్రత్యేకముగా క్రొత్త నిబంధనలో జ్ఞాపకము చేయబడలేదు కానీ సుమారు క్రీ.శ. 52-54 మధ్య సంభవించి యుండవచ్చు.

ఎఫెసును చేరుకొనుటకు ఒనేసిముకు ఒక వారము ప్రయాణం పట్టియుండగా, కైసరయకు వెళ్ళటానికి కొంత ఎక్కువ సమయమే పట్టియుండవచ్చు. అయినను రోమా ప్రయాణం ఎక్కువ సమయాన్ని తీసుకొనియుండవచ్చు మరియు చాలా డబ్బు ఖర్చు అయియుండవచ్చు. ఒనేసిము ఆ పట్టణములోనికి ప్రవేశించగానే పౌలు ఎక్కడున్నాడో కనుగొనుట కష్టమైనదిగా యుండియుండవచ్చు, ఎందుకనగా పరిమాణాన్ని బట్టి; రోమా చాలా పెద్దది కాబట్టి. ఈ ఆలోచనలే చాలామంది రచయితలు ఈ పత్రిక కైసరయ లేదా ఎఫెసునుండి వ్రాయబడి నాయని ముగించుటకు కారణాలైయ్యాయి. యింకను మరికొందరు రోమా పట్టణము చాలా పెద్దదైయుండుటయు మరియు చాలా దూర ప్రయాణము జరుపవలసియుండినదైనందున ఒనేసిము మొదట రోమాకు వెళ్ళినట్టుగా సమర్థించిరి. కొలొస్సీనుండి రోమాకు మధ్యగల దూరము గమనించదగినంత మరియు దిక్కుతోచని స్థితిలో ఒక పారిపోయిన బానిస నిరాశతో వెతుకునట్లు చేసియుండవచ్చు.

పౌలు ఫిలేమోనుకు ఈ పత్రిక ఎఫెస్సు లేదా కైసరయలో వ్రాసియున్నట్లుగా న్యాయ సమ్మతమైన ఆధారాలు యివ్వబడుచుండగా, ఈ పత్రిక క్రి.శ. 60లో రోమానుండి వ్రాయబడ్డాయనే దృష్టితో ఈ పాఠములు వ్రాయబడినాయి.

## క్రీ.శ. మొదటి శతాబ్దములో బానిసత్వము

మొదటి శతాబ్దపు రోమా సామ్రాజ్యములో బానిస సంస్కృతి కలదు. ఆనాటి గొప్ప పట్టణాలలో, మొత్తం జనాభాలో 1/3 వంతు బానిసలు ఉన్నట్లుగా లెక్క వ్రాయబడినవి. ఒక వ్యక్తి ఈ క్రింది విధానాలలో అనగా యుద్ధములో ఓడిపోవుట, సముద్రపు దొంగలచే చెరపట్ట బడినవారు, అప్పుకొరకు లేదా జీతముకొరకు స్వయంగా బానిసలయ్యేవారు, అప్పునుబట్టి కోర్టు ద్వారా శిక్షవిధించబడినవారు, అనాధపిల్లలు, చావుకై విడిచిపెట్టబడిన పిల్లలు, బానిస తల్లికి పుట్టిన పిల్లలు,[2] మొదలగు విధానాలలో ఒకడు బానిసగా మారును.

బానిసలు మరియు బానిస-యజమానులు యిద్దరు కూడ ప్రారంభ సంఘములో ఉన్నట్టుగా క్రొత్త నిబంధన సూచించుచున్నది (ఎఫెసీయులకు 6:5-9; కొలొస్సయులకు 3:22-4:1). యజమానులు న్యాయముగా, నీతిగా, నిష్పక్షపాతముగా యుండవలసినదిగా బోధిస్తుండగా, వారి బానిసలు నిజాయితిగా, కష్టపడి పనిచేయవలసినవారుగా ఆజ్ఞాపించబడ్డారు. బానిసలు మరియు వారి యజమానులు యిద్దరు కూడ ప్రభువును అందరికి యజమానిగా గుర్తించవలసినవారైయున్నారు (కొలొస్సయులకు 4:1). క్రొత్త నిబంధనలో బానిసత్వమనేది నేరుగా ఖండించబడలేదు, కానీ క్రీస్తు సువార్త ప్రకటించుటతో మార్పుచెందినదై, తుదకు ప్రపంచములోని అన్ని ప్రాంతాలలో బానిస సమాజన్ని నాశనము చేసింది. Michael Weed, "స్వాతంత్ర్యపు మరియు సమానత్వపు సువార్తను ప్రకటించుచుండగా - ప్రారంభ సంఘము బానిసత్వము మరియు అన్యాయముతో నిండిన లోకములో చాలా కొద్దిగా మాత్రమే తాత్కాలికపు సమాధానమును ఏర్పాటు చేసియుండచ్చు."[3] బానిసత్వమును ఆచరించుట మరియు క్రైస్తవ సహోదరత్వమునకైన పిలుపుకు మధ్యగల ఈ ఒత్తిడి పౌలు ఫిలేమోనుకు పత్రిక వ్రాయుటకు ఒక సమీపపు పూర్వచరిత్రగా పనిచేయుచున్నది.

సూచనలు

[1]Joseph A. Fitzmyer, *The Letter to Philemon*, The Anchor Bible (New York: Doubleday, 2000), 8. [2]Markus Barth and Helmut Blanke, *The Letter to Philemon*, The Eerdmans Critical Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 2000), 5-8. [3]Michael R. Weed, *The Letters of Paul to the Ephesians, the Colossians, and Philemon*, The Living Word Commentary (Abilene, Tex.: ACU Press, 1971), 12.